# సామెతలు

## సామెతలు 1వ అధ్యాయము

1 దావీదు కుమారుడును ఇశ్రాయేలు రాజునైన సొలొమోను సామెతలు
2 జ్ఞానమును ఉపదేశమును అభ్యసించుటకును; వివేక సల్లాపములను గ్రహించుటకును
3 నీతిన్యాయ యథార్థతల ననుసరించుటయందు బుద్ధి కుశలత ఇచ్చు ఉపదేశము నొందుటకును
4 జ్ఞానములేనివారికి బుద్ధి కలిగించుటకును; యౌవనులకు తెలివియు వివేచనయు పుట్టించుటకును
తగిన సామెతలు.
5 జ్ఞానముగలవాడు విని పాండిత్యము వృద్ధిచేసికొనును; వివేకముగలవాడు ఆలకించి నీతి సూత్రములను
సంపాదించుకొనును.
6 వీటిచేత సామెతలు భావసూచక విషయములను జ్ఞానుల మాటలను వారు చెప్పిన గూఢవాక్యములను జనులు
గ్రహించుదురు.
7 యెహోవాయందు భయభక్తులు కలిగియుండట తెలివికి మూలము
8 నా కుమారుడా, నీ తండ్రి ఉపదేశము ఆలకింపుము; నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయుకుము.
9 అవి నీ తలకు సొగసైన మాలికయు, నీ కంఠమునకు హారములనై యుండును
10 నా కుమారుడా, పాపులు నిన్ను ప్రేరేపింపగా ఒప్పకుము.
11 –మాతోకూడ రమ్ము మనము ప్రాణముతీయుటకై పొంచియుందము
12 పాతాళము మనుష్యులను మ్రింగివేయునట్లు వారిని జీవముతోనే మ్రింగివేయుదము; బలముతో నుండగా
మనము వారిని మ్రింగిబడునట్లు వారు పూర్ణబలముతో నుండగా మనము వారిని మ్రింగివేయుదము రమ్ము
అని వారు చెప్పునప్పుడు ఒప్పకుము.
13 –పలువిధములైన మంచి సొత్తులు మనకు దొరకును మన యిండ్లను దోపుడుసొమ్ముతో నింపుకొందము
14 నీవు మాతో పాలివాడవై యుండుము; మనకందరికిని సంచి ఒక్కటే యుండును అని వారు నీతో చెప్పుదురు.
15 నా కుమారుడా, నీవు వారి మార్గమున పోకుము వారి త్రోవలయందు నడువకుండ నీ పాదము వెనుకకు
తీసికొనుము.
16 కీడు చేయుటకై వారి పాదములు పరుగులెత్తును; నరహత్య చేయుటకై వారు త్వరపడుచుందురు.
17 పక్షి చూచుచుండగా వల వేయుట వ్యర్థము.
18 వారు స్వనాశనమునకే పొంచియుందురు; తమ్మును తామే పట్టుకొనుటకై దాగియుందురు.
19 ఆశాపాతవులందరి గతి అట్టిదే; దానిని స్వీకరించువారి ప్రాణము అది తీయును.
20 జ్ఞానము వీధులలో కేకలు వేయుచున్నది; సంతవీధులలో బిగ్గరగా పలుకుచున్నది
21 గొప్ప సందడిగల స్థలములలో ప్రకటన చేయుచున్నది; పురద్వారములలోను పట్టణములోను
జ్ఞానము ప్రచురించుచు తెలియజేయుచున్నది

22 –ఎట్లనగా, జ్ఞానములేనివారలారా, మీరెన్నాళ్లు జ్ఞానములేనివారుగా ఉండగోరుదురు?
ఆపహాసకులారా, మీరెన్నాళ్లు ఆపహాస్యము చేయుచు ఆనందింతురు
23 నా గద్దింపు విని తిరుగుడి; ఆలకించుడి నా ఆత్మను మీమీద కుమ్మరించుదును.నా ఉపదేవమును మీకు
తెలిపెదను.
24 నేను పిలువగా మీరు వినకపోతిరి, నా చేయిచాపగా ఎవరును లక్ష్యపెట్టకపోయిరి
25 నేను చెప్పిన బోధ మేమియు మీరు వినక త్రోసివేసితిరి. నేను గద్దింపగా లోబడకపోతిరి.
26 కాబట్టి మీకు ఆపాయము కలుగునప్పుడు నేను నవ్వెదను. మీకు భయము వచ్చునప్పుడు నేను
ఆపహాస్యము చేసెదను
27 భయము మీమీదికి తుపానువలె వచ్చునప్పుడు.సుడిగాలి వచ్చునట్లు మీకు ఆపాయము కలుగు నప్పుడు
మీకు కష్టమును దుఃఖమును ప్రాప్తించనప్పుడు నేను ఆపహాస్యము చేసెదను.
28 అప్పుడు వారు నన్ను గూర్చి మొఱ్ఱపెట్టెదరు గాని నేను ప్రత్యుత&తరమియ్యకుందురు. నన్ను శ్రద్ధగా వెదకెదరు
గాని వారికి నేను కనబడకుందును.
29 జ్ఞానము వారికి అసహ్యమాయెను; యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట వారి
కిష్టము లేకపోయెను
30 నా ఆలోచన విననొల్లకపోయిరి; నా గద్దింపును వారు కేవలము తృణీకరించిరి
31 కాబట్టి వారు తమ ప్రవర్తనకు తగిన ఫలము ననుభవించెదరు; తమకు వెక్కసమగువరకు తమ
ఆలోచనలను అనుసరించెదరు
32 జ్ఞానములేనివారు దేవుని విసర్జించి నాశనమగుదురు
బుద్ధిహీనులు క్షేమము కలిగినదని మైమరచి నిర్మూలమగుదురు
33 నా ఉపదేశము నంగీకరించువాడు సురక్షితముగా నివసించును
వాడు కీడు వచ్చునన్న భయము లేక నెమ్మదిగా నుండును

# Proverbs 1 (King James Version)

## Proverbs 1

1The proverbs of Solomon the son of David, king of Israel;

2To know wisdom and instruction; to perceive the words of understanding;

3To receive the instruction of wisdom, justice, and judgment, and equity;

4To give subtilty to the simple, to the young man knowledge and discretion.

5A wise man will hear, and will increase learning; and a man of understanding shall attain unto wise counsels:

6To understand a proverb, and the interpretation; the words of the wise, and their dark sayings.

7The fear of the LORD is the beginning of knowledge: but fools despise wisdom and instruction.

8My son, hear the instruction of thy father, and forsake not the law of thy mother:

9For they shall be an ornament of grace unto thy head, and chains about thy neck.

10My son, if sinners entice thee, consent thou not.

11If they say, Come with us, let us lay wait for blood, let us lurk privily for the innocent without cause:

12Let us swallow them up alive as the grave; and whole, as those that go down into the pit:

13We shall find all precious substance, we shall fill our houses with spoil:

14Cast in thy lot among us; let us all have one purse:

15My son, walk not thou in the way with them; refrain thy foot from their path:

16For their feet run to evil, and make haste to shed blood.

17Surely in vain the net is spread in the sight of any bird.

18And they lay wait for their own blood; they lurk privily for their own lives.

19So are the ways of every one that is greedy of gain; which taketh away the life of the owners thereof.

20Wisdom crieth without; she uttereth her voice in the streets:

21She crieth in the chief place of concourse, in the openings of the gates: in the city she uttereth her words, saying,

22How long, ye simple ones, will ye love simplicity? and the scorners delight in their scorning, and fools hate knowledge?

23Turn you at my reproof: behold, I will pour out my spirit unto you, I will make known my words unto you.

24Because I have called, and ye refused; I have stretched out my hand, and no man regarded;

25But ye have set at nought all my counsel, and would none of my reproof:

26I also will laugh at your calamity; I will mock when your fear cometh;

27 When your fear cometh as desolation, and your destruction cometh as a whirlwind; when distress and anguish cometh upon you.

28 Then shall they call upon me, but I will not answer; they shall seek me early, but they shall not find me:

29 For that they hated knowledge, and did not choose the fear of the LORD:

30 They would none of my counsel: they despised all my reproof.

31 Therefore shall they eat of the fruit of their own way, and be filled with their own devices.

32 For the turning away of the simple shall slay them, and the prosperity of fools shall destroy them.

33 But whoso hearkeneth unto me shall dwell safely, and shall be quiet from fear of evil.